E69 NEWS

# తెలుగు గళం

సామాన్యుల గుండె చప్పుడు

AUG 21


## తెలుసుకుందాం !

**ఆగస్టు 21: చరిత్రలో ఈరోజు**

1993: నాసా మార్స్ అబ్జర్వర్ తో కమ్యూనికేషన్ కోల్పోయింది.

1988: జాతీయ వృద్ధుల దినోత్సవం జరుపుకుంటారు.

2012: భీంరెడ్డి సత్యనారాయణరెడ్డి, భారత స్వాతంత్ర్య సమరయోధుడు మరియు నిజాం విమోచనోద్యమకారుడు మరణించారు.

1940: భారతీయ చిత్రకారుడు లక్ష్మా గౌడ్ జన్మించారు.


గురువారం తెలుగు గళం ఆగస్టు 21 తెలంగాణ - ఆంధ్రప్రదేశ్


## మరోసారి నిరసన చేపట్టిన మైక్రోసాఫ్ట్ ఉద్యోగులు




వాషింగ్టన్ : ఇజ్రాయిల్ సైన్యం గాజాలో కార్యకలాపాలు నిర్వహించడానికి, పాలస్తీనియన్లపై నిఘా కోసం తమ సాఫ్ట్‌వేర్‌ను వినియోగించడాన్ని నిరసిస్తూ మైక్రోసాఫ్ట్ ఉద్యోగులు మంగళవారం సమ్మెకు దిగారు. వాషింగ్టన్‌లోని రెడ్‌మండ్‌లోని కంపెనీ తూర్పు క్యాంపస్‌ను ఉద్యోగులు చుట్టుముట్టారు. క్యాంపస్‌లోని " ఫ్రీజోన్" ప్రాంతాన్ని దిగ్భందించి, "జాయిన్ ది వర్కర్ ఇంటిఫడా, నో లేబర్ ఫర్ జెనోసైడ్ ", ప్రాణత్యాగం చేసిన పాలస్తీనా చిన్నారుల కోసం" అన్న ప్లకార్డులను ప్రదర్శించారు. మైక్రోసాఫ్ట్ ఇజ్రాయిల్ నుండి వైదొలగాలని నో అజూర్ ఫర్ జెనోసైడ్ గ్రూప్ డిమాండ్ చేసింది. మైక్రోసాఫ్ట్ నుండి స్పందన లేకపోవడంతో తమ చర్యలను తీవ్రతరం చేయాలని నిర్ణయించుకున్నట్లు ఒక ప్రదర్శనకారుడు తెలిపారు. గాజాలో విస్తృతంగా వ్యాప్తిచెందిన ఆకలి బాధలు, పౌష్టికాహార లోపం మరియు వ్యాధుల గురించి యుఎన్ తరహా సంస్థల నుండి పెరిగిన హెచ్చరికల నేపథ్యంలో మైక్రోసాఫ్ట్ ఉద్యోగులు నిరసన చేపట్టారు.

మిగతాది 3వ పేజీలో

## వ్యక్తిగత దాడికి అవకాశం లేదు : జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి



న్యూఢిల్లీ : ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో వ్యక్తిగత దాడికి అవకాశం లేదని ఇండియా బ్లాక్ అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ పోటీ ఆరోగ్యకరంగా గౌరవప్రదంగా, మంచి పోటీగా నిలుస్తాయని అన్నారు. ఇరువురి మధ్య పోటీని పోరాటంగా పిలిచేందుకు ఆయన నిరాకరించారు. జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి తెలంగాణకు చెందిన వ్యక్తి కాగా, ఎన్‌డిఎ అభ్యర్థి సి.పి.రాధాకృష్ణన్ తమిళనాడుకి చెందిన సీనియర్ బిజెపి నేత కావడంతో.. ఉపరాష్ట్రపతి పోరుతో ఇరు రాష్ట్రాల మధ్య పోటీ వాతావరణం నెలకొందన్న కథనాలు వైరల్‌గా మారిన సంగతి తెలిసిందే.

వీటిపై జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి స్పందించారు. ఇరువురం వ్యక్తిగతంగా దాడి చేసుకోమని అన్నారు. తాను ఎటువంటి వ్యక్తిగత వ్యాఖ్యలు చేయనని, రాధాకృష్ణన్ కూడా వ్యాక్తిగతంగా దాడి చేయరని ఆశిస్తున్నానని అన్నారు. ఆయన చాలా అనుభవజ్ఞుడు, చాలా కాలంగా ఇక్కడ ఉన్నారని, రెండు-మూడు రాష్ట్రాలకు గవర్నర్‌గా ఉన్నారని ఇది మంచి పోటీ అవుతుందని, వ్యక్తిగత పోరాటం కాదని అన్నారు. ఇది తమిళనాడు తెలంగాణ కాదని, మేమిద్దరం భారత పౌరులమని అన్నారు. తమిళనాడు మరియు తెలంగాణకు ప్రత్యేక పౌరసత్వం లేదని అన్నారు

## ఢిల్లీ సిఎంపై వ్యక్తి దాడి



ఢిల్లీ: ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాపై ఓ యువకుడు దాడి చేశాడు. బుధవారం ఉదయం సివిల్ లైన్స్‌లోని సిఎం అధికారిక నివాసంలో జరిగిన "జన్ సున్వై" కార్యక్రమంలో ఈ ఘటన జరిగినట్లు ముఖ్యమంత్రి కార్యాలయం (సిఎంఓ) వర్గాలు తెలిపాయి. నిందితుడిని సంఘటనా స్థలం నుండి పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు వారు తెలిపారు. నిందితుడు మొదట ముఖ్యమంత్రికి ఫిర్యాదుగా ఒక పత్రాన్ని అందజేసి, ఆపై ఆమెపై దాడి చేసినట్లు బిజెపి నాయకుడు ఒకరు తెలిపారు. సిఎం రేఖ గుప్తాపై జరిగిన దాడిని ఢిల్లీ బిజెపి అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవా తీవ్రంగా ఖండించారు. ఢిల్లీ కాంగ్రెస్ చీఫ్ దేవేందర్ యాదవ్ కూడా ఈ దాడిని ఖండించారు. ఈ సంఘటనను "దురదృష్టకరం" అని అభివర్ణించారు. ముఖ్యమంత్రి మొత్తం ఢిల్లీకి నాయకత్వం వహిస్తున్నారని ఆయన అన్నారు. ఢిల్లీ సిఎం భద్రతను కూడా యాదవ్ ప్రశ్నించారు. ఈ సంఘటన మహిళల భద్రతను కూడా బహిర్గతం చేస్తుంది. ఢిల్లీ సిఎం సురక్షితంగా లేకపోతే, ఒక సామాన్యుడు

మిగతాది 3వ పేజీలో

## గాజా నగరాన్ని స్వాధీనం చేసుకునే ప్రణాళికకు ఆమోదం



జెరూసలెం : గాజా నగరాన్ని స్వాధీనం చేసుకునే ప్రణాళికను ఇజ్రాయిల్ రక్షణ మంత్రి ఆమోదించారు. ఈ ప్రణాళికను అమలు చేసేందుకు సుమారు 60,000మంది ప్రత్యేక సైన్యాన్ని రప్పించేందుకు అధికారం ఇచ్చారని ఆయన మంత్రిత్వ శాఖ ప్రతినిధి బుధవారం ధృవీకరించారు. గాజాలో సుమారు రెండేళ్లుగా కొనసాగుతున్న అమానుష యుద్ధంలో కాల్పుల విరమణ కోసం మధ్యవర్తులు తమ తాజా ప్రతిపాదనపై ఇజ్రాయిల్ అధికారిక ప్రతిస్పందన కోసం ఎదురుచూస్తున్న సమయంలో.. రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ చర్య హమాస్‌పై ఒత్తిడిని మరింత పెంచిందని అన్నారు.

సెప్టెంబర్‌లో ప్రారంభమయ్యే ముసాయిదాతో సుమారు 50,000 మంది సైనికులను పిలిపిస్తామని ఒక సైనిక అధికారి బుధవారం మీడియాతో పేర్కొన్నారు. దాడి తదుపరి దశలో గాజాలో పనిచేసే ప్రధాన దళాలు గాజా నగరంపై దృష్టి సారించే చురుకైన విధుల దళాలుగా ఉంటాయని అన్నారు. ప్రణాళిక ప్రారంభ దశలో భాగంగా గాజా నగరంలోని జైటౌన్ మరియు జబాలియా పరిసరాల్లో సైన్యం ఇప్పటికే విస్తరించిందని అన్నారు.

ఒప్పందం ఏదైనప్పటికీ బందీలందరినీ విడుదల చేయలనే తన పిలుపుపై ప్రభుత్వం దృఢంగా ఉందని ఇజ్రాయిల్ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. ఈ ప్రణాళికపై ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహూ బహిరంగంగా స్పందించలేదు. అయితే గతవారం "బందీలందరినీ ఒకేసారి విడుదల చేసే ఒప్పందాన్ని మరియు మా షరతుల ప్రకారం యుద్ధాన్ని ముగించడానికి " తమ దేశం అంగీకరిస్తుందని అన్నారు.


## రాజీవ్‌గాంధీ జయంతి : నివాళులర్పించిన ప్రధాని మోడీ, ఖర్గే



న్యూఢిల్లీ : నేడు భారత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ ఆయనకు నివాళులర్పించారు. ఈ మేరకు మోడీ ఎక్స్‌లో పోస్టు చేశారు. అలాగే కాంగ్రెస్ ఎంపి, రాజీవ్‌గాంధీ కుమార్తె ప్రియాంక గాంధీ తన తండ్రికి నివాళులర్పించారు. 'మీ నుండి కరుణ, ప్రేమ, దేశభక్తి వంటి విలువలను వారసత్వంగా పొందాము. మేమందరం ఈ విలువలను ఎప్పటికీ కాపాడుకుంటాము. వాటిని ఎవ్వరూ విచ్ఛిన్నం చేయలేరు. వాటిని ఎవరూ ఆపలేరు. వీటికై వేసే మా అడుగుల్ని ఆపలేరు' అని ఆమె తన ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

ఇక ప్రియాంకగాంధీ ఢిల్లీలోని రాజీవ్‌గాంధీ స్మారక చిహ్నం వీర్ భూమి వద్దకు వెళ్లి నివాళులర్పించారు. ఆమె వెంట తన భర్త రాబర్ట్ వాద్రా, కుమారుడు రైహాన్ వాద్రా కూడా వెళ్లి నివాళులర్పించారు. కాంగ్రెస్ అధ్యక్షుడ మల్లికార్జున ఖర్గే, మాజీ కేంద్ర మంత్రి పి. చిదంబరం రాజీవ్‌గాంధీకి నివాళులర్పించారు. 'రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ 'సద్భావన దివాస్'గా జరుపుకుంటుంది. ఈరోజు మనం సద్భావన దివాస్ జరుపుకుంటున్న సందర్భంగా లక్షలాది మందిలో ఆశను ప్రేరేపించి భారతదేశాన్ని 21వ శతాబ్దంలోకి నడిపించిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీని మనం గుర్తు చేసుకుంటాము. భారతదేశానికి సాధించిన అసంఖ్యాక విజయాలు రాజీవ్ గాంధీ వారసత్వాన్ని ప్రతిబింబించాయి. దేశంలో పరివర్తనాత్మక మార్పులను తీసుకువచ్చాయి. ఆయన జయంతి సందర్భంగా ఆయనకు మా ప్రగాఢ నివాళులు అర్పిస్తున్నాము' అని ఖర్గే ఎక్స్‌లో పోస్టు చేశారు.

## హిమాచల్ ప్రదేశ్‌లో వరుస భూకంపాలు



చంబ: హిమాచల్ ప్రదేశ్‌లో వరుస భూకంపాలు హడలెత్తించాయి. రాష్ట్రంలోని చంబ జిల్లాలో తెల్లవారుజామున 03:27 గంటలకు 3.3 తీవ్రతతో మొదటి భూకంపం సంభవించింది. అదే జిల్లాలో గంట తరువాత (4:39 గంటలకు) 4.0 తీవ్రతతో మరో భూకంపం సంభవించింది. దీంతో ప్రజలు భయందోళనలకు గురైయ్యారు.


మరోవైపు హిమాచల్ ప్రదేశ్ అంతటా రుతుపవనాలు పెద్ద ఎత్తున విధ్వంసం సృష్టించాయి. భారీ వర్షాలు కారణంగా జూన్ 20 నుండి మొత్తం మరణాల సంఖ్య 276కు పెరిగిందని హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ మంగళవారం సాయంత్రం విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది. ప్రాణనష్టంతో పాటు వంతెనలు కొట్టుకుపోవడం, ఇళ్ళు, పశువుల కొట్టాలు, వ్యవసాయ భూములు మరియు పంటలు, స్మశాన వాటికలకు విస్తృత నష్టం వాటిల్లిందని నివేదికలో పేర్కొన్నారు. మొత్తం 1,104 ఇళ్లు పూర్తిగా దెబ్బతినగా, 37 దుకాణాలు, కర్మాగారాలు ధ్వంసమయ్యాయని పేర్కొన్నారు.

## ఫిల్మ్ ఛాంబర్ సమస్యలను చర్చించి పరిష్కారం చూపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశం



తెలుగు సినిమా పరిశ్రమలో పెద్ద సంక్షోభం నెలకొంది. ఫిల్మ్ వర్కర్స్ ఫెడరేషన్ పిలుపుతో 17 రోజులుగా కొనసాగుతోన్న సమ్మె కారణంగా అన్ని షూటింగులు పూర్తిగా ఆగిపోయాయి. చిన్నా, పెద్దా అన్న తేడా లేకుండా ప్రతి సినిమా ప్రాజెక్ట్ నిలిచిపోవడం వల్ల నిర్మాతలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. సమ్మె వెనుక ప్రధాన కారణం వేతనాల పెంపు. కార్మికులు తమ వేతనాలను 30 శాతం మేర పెంచాలని పట్టుబడుతుండగా, ఇప్పటికే భారీ నష్టాల్లో ఉన్న నిర్మాతలు ఆ డిమాండ్‌ను నెరవేర్చడం సాధ్యం కాదని చెబుతున్నారు. ఇప్పటికే పలుమార్లు ఫెడరేషన్ నాయకులు, నిర్మాతలు సమావేశమైనా ఎటువంటి పరిష్కారం దొరకలేదు. ప్రతి చర్చా విఫలమవుతుండటంతో పరిస్థితి మరింత ఉద్రిక్తమైంది. ఈ నేపథ్యంలో మెగాస్టార్ చిరంజీవి ముందుకు వచ్చి మధ్యవర్తిత్వం చేసినా ఎటువంటి ఫలితం రాలేదు. సమ్మె విషయంలో ఎవరూ వెనక్కి తగ్గకపోవడంతో ఇరుపక్షాల మధ్య

## భారత్‌పై అమెరికా అదనపు సుంకాలను ఖండించిన రష్యా



న్యూఢిల్లీ : రష్యా ముడి చమురును సేకరిస్తున్న భారత్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అదనపు సుంకాలు విధించడాన్ని భారత్‌లోని రష్యా రాయబార కార్యాలయం బుధవారం తీవ్రంగా విమర్శించింది. భారత్ నుండి వస్తువులు అమెరికా మార్కెట్‌కు వెళ్లలేకపోతే, వారు రష్యాకు ఎగుమతి చేయవచ్చని తెలిపింది. అమెరికా ఆంక్షలు ద్వంద్వ ప్రమాణాలను ప్రదర్శిస్తున్నాయని, జాతీయ ప్రయోజనాలను విస్మరించాయని విమర్శించింది. ఇరు దేశాల మధ్య వాణిజ్యానికి ఆటంకం కలిగించే అడ్డంకులను తొలగించాలనే రష్యా దృఢసంకల్పాన్ని రాయబార కార్యాలయ అధికారి స్పష్టం చేశారు. రష్యా ముడి చమురును కొనుగోలు చేయవద్దని భారత్‌పై ఒత్తిడి సహేతుకం కాదని మండిపడ్డారు.

ఈ ఏడాది చివరి నాటికి ప్రధాని మోడీ, రష్యా అధ్యక్షుడు పుతిన్‌లు సమావేశం కానున్నారని భారత్‌లోని రష్యా రాయబార కార్యాలయ అధికారి ఒకరు తెలిపారు. అయితే షెడ్యూల్ ఇంకా ఖరారు కాలేదని అన్నారు. చెల్లింపు వ్యవస్థలను మెరుగుపరచడం, వాణిజ్య అడ్డంకులను తొలగించడం ద్వారా భారత్‌తో వాణిజ్య సంబంధాలను బలోపేతం చేయాలన్న రష్యా లక్ష్యానికి అనుగుణంగా ఈ ప్రకటన వెలువడింది.

మిగతాది 3వ పేజీలో

## హౌస్‌లో బ్యానర్లు, ప్లకార్డులు తీసుకురావద్దు.. ప్రతిపక్ష ఎంపీలను కోరిన స్పీకర్



న్యూఢిల్లీ : జూలై 21న ప్రారంభమైనప్పటి నుంచి ఉభయ సభల్లో బీహార్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై చర్చ జరపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. అయితే ప్రభుత్వం మాత్రం చర్చకు అంగీకరించడం లేదు. దీంతో ప్రతిపక్ష ఎంపీలు పార్లమెంట్ హౌస్‌లో, వెలుపల ప్లకార్డులు, బ్యానర్లు పట్టుకుని నిరసనలు కొనసాగిస్తున్నారు. వారి నిరసనలతో పార్లమెంటు దద్దరిల్లుతోంది. దీంతో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా సభను వాయిదాల పర్వం కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా హౌస్‌లోకి బ్యానర్లు, ప్లకార్డులను తీసుకురావద్దని ప్రతిపక్ష ఎంపీలను కోరారు. చర్చలు సజావుగా సాగేందుకు ప్రతిపక్ష సభ్యులు సహకరించాలని స్పీకర్ కోరారు. ఎస్ఐఆర్‌పై చర్చకు డిమాండ్ చేస్తూ.. ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేయడంతో సభకు అంతరాయం కలిగిందని స్పీకర్ తెలిపారు. కాగా, ఈ సందర్భంగా చెక్క కర్రలతో కట్టిన బ్యానర్లు సభలో సముచితం కాదు. మీలో చాలామంది నినాదాలు చేస్తారు, కర్రలు, ప్లకార్డులు, బ్యానర్లు తీసుకువస్తారు. కానీ వీటిని ఇలా సభకు తీసుకురావడం తగిన చర్య కాదు. మీరందరూ రాజకీయ పార్టీలకు చెందినవారు కాబట్టి.. మీరు సభకు సహకరించాలి అని స్పీకర్ ఓంబిర్లా ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి వ్యాఖ్యానించారు.

## 'ఉక్కు'పై టిడిపి కూటమి నేతల వంచన

- నాడు ప్రయివేటీకరణను అడ్డుకుంటామని చెప్పి..ఇప్పుడు సమర్థనలా?
- సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు ఆగ్రహం




కలెక్టరేట్ (విశాఖపట్నం) : విశాఖ ఉక్కు ప్రయివేటీకరణను అధికార టిడిపి కూటమి నేతలు సమర్థిస్తుండటం పట్ల సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ ప్రయత్నాలను కేంద్ర ప్రభుత్వం వేగవంతం చేసిందని, కేంద్ర ప్రభుత్వ చర్యలను రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం మొండిగా సమర్థిస్తోందని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు అన్నారు. సిఐటియు జిల్లా కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ%% విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ కానివ్వబోమని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన కూటమి నాయకులు నేడు స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను పూర్తిగా సమర్థిస్తున్నారని విమర్శించారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను 34 విభాగాలుగా చేసి ఆపరేషన్, మెయింటెనెన్స్ మొత్తం పనులను కొత్త కాంట్రాక్టర్లకు అప్పగించేందుకు ఈ నెల 16న ప్రకటన ఇచ్చారని తెలిపారు. దీనివల్ల పర్మినెంట్ ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు, ఆఫీసర్లతో సహా మొత్తం పనులన్నీ కొత్త కాంట్రాక్టర్లకు అప్పగిస్తారని పేర్కొన్నారు. స్థానికులుగా ఉన్నవారందరూ పూర్తిగా పనులు కోల్పోతారని, గాజువాక ప్రాంతం ఎడారిగా మారిపోనుందని ఆవేదన వ్యక్తంచేశారు. టిడిపి, జనసేన కూటమి ప్రభుత్వ సాయంతో కేంద్ర ప్రభుత్వం ఐదు వేల మంది కాంట్రాక్టు కార్మికులకు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా, ఒక్క రూపాయి కూడా నష్టపరిహారం చెల్లించకుండా ఏకపక్షంగా తొలగించారని తెలిపారు. రెండు దఫాలు విఆర్ఎస్ పేరుతో నైపుణ్యం కలిగిన ఆఫీసర్లు, కార్మికులను బయటకు గెంటివేస్తున్నారని విమర్శించారు. కార్మికులను భయపెట్టి ప్రయివేటీకరణ చేయాలని కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోందన్నారు. ఇప్పటివరకు బిజెపి చేసిన తప్పుడు వాదనలను టిడిపి నాయకులు భుజానవేసుకొని వాదనలు చేస్తున్నారని విమర్శించారు.

## సీఎం చంద్రబాబుకు నమస్తే చెప్పిన రోబో



ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ రంగంలో మైలురాయిగా నిలిచే ప్రాజెక్ట్‌ను చేపట్టింది. మంగళగిరిలోని మయూరి టెక్ పార్క్‌లో అత్యాధునిక "రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్"ను అధికారికంగా ప్రారంభించింది. వారందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. టెక్నాలజీ అంటే ఇదే అని అనిపించేలా ఈ దృశ్యం సాగింది. ఈ హబ్ ద్వారా నూతన ఆవిష్కరణలు,

మిగతాది 3వ పేజీలో

# రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివి

- సాంకేతిక రంగానికి పునాది వేసిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ..
- ప్రపంచదేశాల్లో దేశాన్ని బలమైన దేశంగా చేయడానికి రాజీవ్ చేసిన కృషి వెలకట్టలేనిది..
- ప్రజాస్వామ్య దేశానికి పంచాయతీ రాజ్ సంస్థలు అవసరమని గుర్తించి వాటిని తీర్చిదిద్దిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ..
- భూపాలపల్లిలో జరిగిన రాజీవ్ గాంధీ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



తెలుగు గళం న్యూస్ జయశంకర్ భూపాలపల్లి

భారతదేశాన్ని ఆధునిక దిశగా తీసుకెళ్లిన దూరదృష్టి కలిగిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ అని, ప్రపంచదేశాల్లో దేశాన్ని బలమైన దేశంగా చేయడానికి రాజీవ్ చేసిన కృషి, సేవలు మరువలేనివని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈరోజు(బుధవారం) భారతరత్న, మాజీ ప్రధాని స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ 81వ జయంతి సందర్భంగా భూపాలపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు ఇతర కాంగ్రెస్ ముఖ్య నాయకులతో కలిసి పాల్గొన్నారు. ముందుగా రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం ఎమ్మెల్యే కేకు కోసి వేడుకలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ... దేశానికి సమాచార, సాంకేతిక రంగానికి పునాది వేసిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. యువతకు శక్తి ఇచ్చిన నాయకుడిగా రాజీవ్ గాంధీ ఎప్పటికీ అందరికీ గుర్తుండిపోతారన్నారు. రాజీవ్ గాంధీ టెలీకమ్యూనికేషన్,రక్షణ, వాణిజ్య, విమానయాన సంస్కరణలు ప్రవేశపెట్టారని అన్నారు. విద్యావకాశాల సమానత్వం కోసం నేషనల్ పాలసీ ఫర్ ఎడ్యుకేషన్ ను తీసుకొచ్చినట్టు గుర్తుచేశారు. యువత ప్రయోజనాలే లక్ష్యంగా ఐటీ, విద్య రంగాల్లో సంస్కరణలు తీసుకొచ్చిన రాజీవ్ గాంధీ రాజకీయాల్లో కూడా వారి భాగస్వామ్యాన్ని పెంచేందుకు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారు. 61వ రాజ్యాంగ సవరణతో ఓటేసేందుకు కనీస వయసు 21 నుండి 18 ఏళ్లకు తగ్గించిన నాయకుడు రాజీవ్ గాంధీ అని ఎమ్మెల్యే అన్నారు. 91 పార్లమెంట్ ఎన్నికల్లో 40 శాతం టికెట్లను యువతకు కేటాయించి తాను మాటలకారి కాదని, చేతల్లో చూపిస్తానని రాజీవ్ గాంధీ నిరూపించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ నేతలు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్ నేతలు ఉన్నారు.

# ఘనపూర్ పోలీస్ స్టేషన్‌లో పీస్ కమిటీ సమావేశం

- వినాయక విగ్రహం కోసం తప్పనిసరిగా ఆన్‌లైన్ అప్లికేషన్
- మండపాల్లో కరెంట్ పర్మిషన్ తీసుకోవాలి
- డిజేలు వినియోగించరాదు
- కొత్త ప్రదేశాల్లో విగ్రహాలు వద్దు
- అన్ని మతాల సమైక్యతతో పండుగ జరుపుకోవాలి

తెలుగు గళం న్యూస్ స్టేషన్ ఘనపూర్,ఆగస్టు 20



వినాయక చవితి సందర్భంగా స్టేషన్ ఘనపూర్ పోలీస్ స్టేషన్‌లో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సిఐ వేణు మాట్లాడుతూ.. వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకునే వారు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో అప్లికేషన్ చేసుకోవాలని సూచించారు. మండపాల యజమానులు కరెంట్ కనెక్షన్ కోసం అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. అలాగే ప్రతి రోజు రాత్రి మాత్రమే పాడుకోవాలని సూచించారు. పండుగల సందర్భంగా డిజెలు వినియోగించరాదని హెచ్చరించారు. కొత్త ప్రదేశాలలో విగ్రహాలు ఏర్పాటు చేయకూడదని స్పష్టం చేశారు. అన్ని మతాల వారు కలిసికట్టుగా,శాంతియుతంగా పండుగను జరుపుకోవాలని పోలీస్ అధికారులు పిలుపునిచ్చారు.

# గుంతలమయమైన అంతర్గత రోడ్ల సమస్యను పరిష్కరించాలి

- తమ్మడపల్లి జి గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన
- రోడ్ల గుంతలు,మురుగు నీరు-ప్రజలు తీవ్ర ఇబ్బందులు
- కాలువల సమస్యలు,తాగునీటి లీకేజీలపై ఆగ్రహం
- డెంగ్యూ-మలేరియా వ్యాప్తి ఆందోళనకరం
- ప్రభుత్వం వెంటనే స్పందించాలంటూ సిపిఎం డిమాండ్

తెలుగు గళం న్యూస్ జఫర్ఘఢ్



జనగామ జిల్లా జఫర్గడ్ మండలంలోని తమ్మడపల్లి (జి) గ్రామంలో బుధవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామ ప్రజల సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల నాయకులు,గ్రామ కార్యదర్శి వడ్లకొండ సుధాకర్ మాట్లాడుతూ గ్రామంలోని అంతర్గత రోడ్లు గుంతలమయమై ప్రజలు రాకపోకల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రోడ్ల కిరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలు క్రిమి-కీటకాలకు ఆశ్రయంగా మారి ఇళ్లలోకి చొరబడుతున్నాయని, అలాగే కాలువలు సరిగా లేకపోవడంతో మురుగు నీరు,వర్షపు నీరు ఎక్కడికక్కడ నిలిచి దుర్వాసన వ్యాపిస్తోందని ఆయన తెలిపారు. దాంతో దోమలు విస్తరిస్తూ డెంగ్యూ,మలేరియా వంటి వ్యాధులు పెరిగి కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాయని అన్నారు. తాగునీటి పైపులు తరచూ పగలడం,లీకేజీలు జరగడం కూడా తీవ్ర సమస్యగా ఉందని,ఇందుకు శాశ్వత పరిష్కారం చూపి ఉదయాన్నే శుద్ధమైన,సరిపడ త్రాగునీటిని అందించేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వెంటనే ఎంపీడీవో,స్పెషల్ ఆఫీసర్ స్పందించి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి సమస్యలు పరిష్కరించకపోతే,ప్రజలను సమీకరించి సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వేల్పుల పెద్ద రాములు,వేల్పుల సంపత్,వేల్పుల ఎల్లయ్య,వడ్లకొండ వెంకన్న,నక్క నరసమ్మ,ఉప్పునూతల సోమయ్య,వేల్పుల కొరమ్మ,వడ్లకొండ సరిత తదితరులు పాల్గొన్నారు.

# రేగొండ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైని సన్మానించిన పలువురు నాయకులు

తెలుగు గళం న్యూస్ జయశంకర్ భూపాలపల్లి రేగొండ




జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండల స్థానిక పోలీస్ స్టేషన్ లోని నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై రాజేష్ ను రేగొండ మండల కాంగ్రెస్ పార్టీ తరఫున మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి రేగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య మరియు మాజీ ఎంపీపీ పున్నం లక్ష్మీ రవి స్థానిక పోలీస్ స్టేషన్లో బాధ్యతలు చేపట్టినటువంటి ఎస్సై రాజేష్ కు స్వీట్లు తినిపించి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రేగొండ మండల మాజీ ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు పట్టె%శీ% శంకర్,కాంగ్రెస్ పార్టీ రేగొండ టౌన్ అధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి,మహిళా కాంగ్రెస్ రేగొండ మండల అధ్యక్షురాలు బూర్గుల ప్రమాద దేవి,రేగొండ టౌన్ మాజీ ఉపసర్పంచ్ గండి తిరుపతి గౌడ్,ఉమ్మడి రేగొండ మండల బీసీ సెల్ అధ్యక్షులు పొనుగంటి వీరబ్రహ్మం,ఉమ్మడి రేగొండ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు బానోతు రవీందర్ నాయక్,ప్రధాన కార్యదర్శి స్వామి,కాంగ్రెస్ పార్టీ నాయకులు కోలేపాక ప్రసంగి,రామారావు,నారాయణపురం మాజీ సర్పంచ్ గైకోటి రవి,కాంగ్రెస్ నాయకులు ఖ్యాతం సదయ్య,బొజ్జం రవి,తిరుపతి గౌడ్, జున్ను సదానందం,సురేష్,ఉమ్మడి రేగొండ మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాస ప్రశాంత్,యువజన నాయకులు ఎంకే తరుణ్,యువజన కాంగ్రెస్ రంగయ్యపల్లి గ్రామ అధ్యక్షుడు,కొమ్మురాజు భాస్కర్ ఉపాధ్యక్షుడు పున్నం సాయి,యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు కోయిల కార్తీక్ పాల్గొన్నారు.

# తక్షణమే పాలకుర్తి మండల రైతంగానికి యూరియా అందించాలి-పసునూరి నవీన్

తెలుగు గళం న్యూస్ పాలకుర్తి



జనగామ పాలకుర్తి మండల కేంద్రంలో యూరియా కోసం రైతులు ఉదయం నుంచే క్యూలైన్లలో బారులు తీరుతున్నారు. ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకున్న బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ మాట్లాడుతూ..గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి కొంతైనా ఉంటే,నేటి పరిస్థితి రైతన్నలపై రాకపోయేది. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు యూరియ కోసం అరిగోస పడుతున్నారు. వెంటనే యూరియా సరఫరా చేయకపోతే,పాలకుర్తి రైతాంగం తరపున పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం"అని హెచ్చరించారు. రైతులు తమ గోడును పసునూరి నవీన్ కి వ్యక్తం చేయగా,ఆయన వెంటనే ఎఓని కలిసి రైతులకు తక్షణమే యూరియా సరఫరా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కదుదుల కరుణాకర్ రెడ్డి (పాలకుర్తి పట్టణ అధ్యక్షులు)బానోత్ మహేందర్ నాయక్ (జనగాం జిల్లా యువజన నాయకులు),లకవత్ వెంకట్ (మండల యువజన నాయకులు),కోల నారాయణ (మండల నాయకులు),జంపాల అంజయ్య,రాజ్ మహమ్మద్ (బిఆర్ఎస్ మండల మైనార్టీ నాయకులు),సురేష్ నాయక్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ముచ్చర్ల గ్రామంలో సీసీ కెమెరాలు ప్రారంభించిన కాజీపేట ఏసీపీ పింగిళి ప్రశాంత్ రెడ్డి

తెలుగు గళం న్యూస్ హన్మకొండ




హన్మకొండ జిల్లా హసన్‌పర్తి మండలం ముచ్చర్ల గ్రామంలో భద్రతా పరిరక్షణ కోసం గ్రామ అభివృద్ధి కమిటీ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను కాజీపేట ఏసీపీ పింగిళి ప్రశాంత్ రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపీ ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడం సమాజ అభివృద్ధికి ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. గ్రామంలో శాంతి భద్రతలు కాపాడటానికి సీసీ కెమెరాలు కీలకపాత్ర పోషిస్తాయని తెలిపారు. కుల,మత,రాజకీయ పార్టీలకతీతంగా గ్రామస్తులు కలిసిమెలిసి ఉండాలని పిలుపునిచ్చారు. గ్రామంలో మద్యనిషేధం అమలు చేయడంలో గ్రామ అభివృద్ధి కమిటీ,యువత చేసిన కృషి అభినందనీయమని ప్రశంసించారు. ముచ్చర్ల గ్రామాన్ని ఆదర్శంగా తీసుకుని ఇతర గ్రామాలు కూడా అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని సూచించారు. ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరిగిన వెంటనే పోలీసులకు సమాచారం అందిస్తే దోషులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామ శాంతి భద్రత పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్న గ్రామ పోలీస్ అధికారి నాగపూరి యాదగిరి గౌడ్ను ఈ సందర్భంగా ఏసీపీ సన్మానించారు. కార్యక్రమంలో హసన్‌పర్తి సీఐ చేరలు,ఎస్సై రవికుమార్,సిద్దయ్య,కాంగ్రెస్ నాయకులు దేవరకొండ అనిల్‌కుమార్,మాజీ చైర్మన్ సంఘంరెడ్డి సుందర్‌రాజ్ యాదవ్,బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్,పెద్ది ఇంద్రసేన రెడ్డి,మాదూరి మనోహర్,మండల రవీందర్,చల్ల వెంకటేశ్వర్ రెడ్డి,సుర ప్రతాప్,దామెర శ్యామ్,సారయ్య,మాట్టడ సాంబయ్య,ప్రతాప్,జితేందర్,సాంబరాజు,పులిగారి రాజేష్,సుర ప్రమోద్,రాము యాదవ్,కంచరకుంట్ల మల్లారెడ్డి,సుధాకర్ రెడ్డి,రావుల యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఐనవోలు శ్రీ మల్లికార్జునస్వామి దేవస్థానంలో బహుళ త్రయోదశి ఉత్సవాలు

"ప్రదోషకాలంలో శ్రీ నందీశ్వర స్వామికి పంచామృతాభిషేకం-భక్తి శ్రద్ధలతో హారతి"



తెలుగు గళం న్యూస్ ఐనవోలు

హనుమకొండ జిల్లా ఐనవోలు శ్రీ మల్లికార్జునస్వామి దేవస్థానంలో బహుళ త్రయోదశి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ప్రదోషకాలంలో శ్రీ నందీశ్వర స్వామికి పంచామృతాలతో అభిషేకం చేసి,అనంతరం శ్రీ స్వామివారికి మరియు నందీశ్వరునికి ఏకకాలంలో హారతి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు,ఉప ప్రధాన అర్చకులు పాతర్లపాటి రవీందర్,ప్రధాన అర్చకులు ఐనవోలు మధుకర్ శర్మ,వేదపండితులు గట్టు పురుషోత్తం శర్మ,విక్రాంత్ వినాయక్ జోషి,అర్చకులు నందనం భాను ప్రసాద్,మధు శర్మ తదితరులు పాల్గొన్నారు. అలాగే భక్తులు మరియు అర్చక సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరై భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

ఇవ్వాలన్న సోయి లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుంది అన్నారు, కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ ముఖ్యంగా రైతులను ఆగం చేస్తున్న ఈ కాంగ్రెస్ పార్టీకి రైతుల గోస తగులుతుందన్నారు, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను కప్పి పుచ్చుకునేందుకు రేవంత్ రెడ్డి చేస్తున్న దురదృష్టపు పాలన అన్నారు,కేసీఆర్ ను తెలంగాణ సమాజంలో తక్కువ చేయాలని తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ ముద్రను చెరిపేయాలని ఆలోచన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందన్నారు ,కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి వరంగల్, నల్గొండ, కరీంనగర్, ఖమ్మం జిల్లాల రైతులు రెండు కార్లు పంటలు పండి రైతులు సంతోషం వ్యక్తం చేసే వారు అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినంక కాళేశ్వరం ద్వారా వచ్చే నీటిని రాకుండా చేసి రైతులను ఆగం చేస్తుందన్నారు, తెలంగాణ ప్రజలకు ఇచ్చిన 420 హామీల ను ఎప్పుడు అమలు చేస్తారన్నారు,ఎన్నికల్లో గెలిచేందుకు కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది అన్నారు,రైతులకు 100శాతం ఋణ మాఫీ చేస్తామని చెప్పి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాక చేతులెత్తేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు,

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పి అధికారంలో కి వచ్చి బీసీలను మభ్య పెట్టే విధంగా డిల్లీ లో ధర్నా లు అంటూ నాటకాలు ఆడుతున్నారన్నారు,మహిళలకు 2500 ఇస్తామని చెప్పి ఇంతవరకు ఇచ్చిన దిక్కులేదు గాని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాడట ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వ%శీ%, వికలాంగులు 6000 రూపాయల పెన్షన్ ఇస్తామని చెప్పి వికలాంగులను మోసం చేసింది అన్నారు,బిఆర్ఎస్ కార్యకర్తలు కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసే ఆరోపణలు ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి భారీ మూల్యం తప్పదు అన్నారు, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ తెలంగాణ ప్రభుత్వం వస్తుందని రైతులు,నిరుద్యోగ విద్యార్థులు, మహిళలు అందరు ఎదురుచూస్తున్నారని, ముఖ్యంగా రైతులు ఈ ప్రభుత్వం పోయి కేసీఆర్ ప్రభుత్వమే రావాలని కోటి ఆశలతో ఎదురుచూస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు,మాజీ ఎంపీపీ గడ్డం వెంకన్న,గాదె అశోక్ రెడ్డి, కేసముద్రం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రాంపల్లి రవి గౌడ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తేజావత్ రవీందర్,కాలు నాయక్,కొమ్ము చంద్రశేఖర్, మాజీ ఎంపిటిసి కొమ్ము నరేష్,బిఆర్ఎస్ పార్టీ మాజీ కౌన్సిలర్లు రేఖ వెంకటేశ్వర్లు, వెంకన్న,సీనియర్ నాయకులు బాలాజీ నాయక్,గండి మహేష్ గౌడ్,గంధసిరి కృష్ణ,దుస్స నరసయ్య, అజ్మీర రెడ్డి, మండలంలోని వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కక్కిరాలపల్లి ఎక్స్ రోడ్డులో ఆటో బోల్తా పడి పలువురికి గాయాలు



(తెలుగుగళం,ఐనవోలుమండలం)ఆగస్టు20:అయినవోలు మండలంలోని కక్కిరాలపల్లి గ్రామం నుండి గవిచర్లకు వెళ్తున్న క్రమంలో కక్కిరాలపల్లి గ్రామ శివారు మూలమలుపు వద్ద ఆటో బోల్తా పడగా ఆటోలో ప్రయాణిస్తున్న 8మంది ప్రయాణికులలో ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా మిగతా వారికి చిన్న చిన్న గాయాలు కావడం జరిగింది. సంఘటన సమాచారం అందుకున్న 108 సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందిస్తూ ఎంజీఎం ఆసుపత్రికి తరలించిన 108 అంబులెన్స్ సిబ్బంది తిరుపతి,రాజు పాల్గొన్నారు.

# ఆగస్టు 22న తెలంగాణ బంద్



మార్వాడీల దాడులకు వ్యతిరేకంగా ఈ నెల 22న తెలంగాణ బంద్ కు పిలుపునిస్తున్నట్లు ఓయూ జేఏసీ ప్రకటించింది. సోమవారం ఓయూ ఆర్ట్స్ కాలేజీ వద్ద ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి మాట్లాడుతూ.. రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాల నుంచి వలస వచ్చిన మార్వాడీలు తెలంగాణ కుల వృత్తులను దెబ్బతీస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రజలను మార్వాడీలు దోచుకుంటున్నారని మండిపడ్డారు. ఈ సందర్భంగా మార్వాడీ గో బ్యాక్ అంటూ జేఏసీ నేతలు నినాదాలు చేశారు.



## నిరసన చేపట్టిన మైక్రోసాఫ్ట్ ఉద్యోగులు

ప్రతీక్షణం పాలస్తీనాలో పరిస్థితులు మరింత దిగజారిపోతున్నాయని నిరసనలో పాల్గొన్న మైక్రోసాఫ్ట్ ఉద్యోగి నస్రీన్ తెలిపారు. పాలస్తీనాలో ప్రజలు ఆకలితో అలమటిస్తున్నారు. బాంబుదాడులకు గురవుతున్నారు, వికలాంగులుగా మారుతున్నారు. మన నిరసనను తీవ్రతరం చేయాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. నిరసనకారులపై పోలీసులు జులుం ప్రకటించారు. నిరసన విరమించకుంటే అరెస్ట్ చేస్తామని బెదిరింపులకు దిగారు. దీంతో రెండు గంటల తర్వాత ఉద్యోగుల నిరసన ముగిసింది. అజూర్ సాఫ్ట్‌వేర్ వినియోగంపై స్వతంత్ర దర్యాప్తును ప్రారంభిస్తున్నట్లు మైక్రోసాఫ్ట్ సంస్థ గతవారం ప్రకటించిన సంగతి తెలిసిందే.

## భారత్‌పై అమెరికా అదనపు సుంకాలను ఖండించిన రష్యా

రష్యా ముడి చమురుపై భారత్‌కు సుమారు 5శాతం తగ్గింపు వస్తోందని, దీంతో భారత్‌కు లాభం ఎక్కువని, కొనుగోళ్లను మార్చుకునే అవసరం లేదని భారత్ నిర్ణయించుకుందని రాయబార కార్యాలయం పేర్కొంది. రష్యా ముడిచమురుకు ప్రత్యామ్నాయం లేదని, పోటీతత్వం కలిగి ఉందని తెలిపింది. భారత్ రష్యాకు చాలా ముఖ్యమైన వాణిజ్య భాగస్వామి అని కూడా పేర్కొంది. ట్రంప్ విధించిన 25శాతం అదనపు సుంకం ఉద్రిక్తతలకు మరింత బలం చేకూరుస్తోందని విమర్శించింది. రష్యాతో భారత్‌చమురు వాణిజ్యాన్ని రష్యా ఉక్రెయిన్ యుద్ధానికి పరోక్ష ఆర్థిక సాయంగా అమెరికా చూస్తోందని మండిపడింది. వాణిజ్య కార్యకలాపాలను సులభతరం చేయడానికి భారత్‌తో మెరుగైన చెల్లింపు విధానాలను అభివృద్ధి చేయడానికి నిబద్ధత కలిగి ఉన్నట్లు రష్యా రాయబార కార్యాలయం పేర్కొంది. ప్రపంచ సవాళ్లు ఉన్నప్పటికీ.. ఈ రెండు దేశాలు తమ బలమైన ఆర్థిక భాగస్వామ్యాన్ని కొనసాగించేందుకు కృషి చేస్తున్నందున ఈ చర్య చాలా ముఖ్యమైనదని పేర్కొంది.

ద్వైపాక్షిక సంబంధాలపై రాయబార కార్యాలయ ప్రతినిధి విశ్వాసం వ్యక్తం చేశారు. ఇబ్బందులు ఎదురైనపుడు కూడా సమర్థవంతంగా కలిసి పనిచేయడానికి ఇరు దేశాలు నిరంతరం మార్గాలను కనుగొన్నాయని అన్నారు. పుతిన్, మోడీల మధ్య జరగబోయే సమావేశం రెండు దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని అన్నారు. వాణిజ్యం, రక్షణ మరియు సాంకేతికత సహా వివిధ రంగాల్లో ద్వైపాక్షిక సహకారం కోసం ఇరువురు నేతలు గతకొన్నేళ్లుగా సన్నిహిత దౌత్య సంబంధాలను కొనసాగించారని అన్నారు.

## ఢిల్లీ సిఎంపై వ్యక్తి దాడి



లేదా సాధారణ మహిళ ఎలా సురక్షితంగా ఉంటారు?" అని దేవేందర్ యాదవ్ వ్యాఖ్యానించారు.

ఢిల్లీ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకురాలు అతిషి బుధవారం ముఖ్యమంత్రి రేఖ గుప్తాపై జరిగిన దాడిని ఖండించారు. ఈ మేరకు ఆమె ఎక్స్ లో పోస్టు చేశారు. ప్రజాస్వామ్యంలో హింసకు చోటు లేదని అతిషి అన్నారు. "ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తాపై జరిగిన దాడి అత్యంత ఖండించదగినది. ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలు, నిరసనలకు చోటు ఉంటుంది. కానీ హింసకు చోటు లేదు. నిందితులపై ఢిల్లీ పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాము. ముఖ్యమంత్రి పూర్తిగా సురక్షితంగా ఉన్నారని ఆశిస్తున్నాము" అని ఆమె పేర్కొన్నారు.

## సీఎం చంద్రబాబుకు నమస్తే చెప్పిన రోబో

చంద్రబాబు అక్కడ ఏర్పాటు చేసిన వివిధ టెక్నాలజీ ప్రదర్శనలను పరిశీలించారు. ఈ క్రమంలో ఓ రోబో, సద్వినయంతో చంద్రబాబుకు నమస్కారం చేసింది. దీనికి స్పందనగా ఆయన కూడా రోబోకు నమస్కరించారు. ఈ సన్నివేశం అక్కడున్న వారందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. టెక్నాలజీ అంటే ఇదే అని అనిపించేలా ఈ దృశ్యం సాగింది. ఈ హబ్ ద్వారా నూతన ఆవిష్కరణలు, స్టార్టప్‌లు, పరిశోధనల అభివృద్ధికి అవసరమైన అన్ని రకాల వనరులు అందుబాటులోకి వస్తాయి. ముఖ్యంగా యువతకు ఇది ఒక గొప్ప వేదికగా నిలుస్తుంది. టెక్ రంగంలో తమ ప్రతిభను నిరూపించుకోవాలనుకునే వారికి ఇది ఒక విలువైన అవకాశంగా మారనుంది. రాష్ట్ర అభివృద్ధికి బలమైన అడుగు

ఈ ఇన్నోవేషన్ హబ్ ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను దేశంలో టెక్నాలజీ గేట్‌వేగా అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రం టెక్నాలజీ రంగంలో ముందు వరుసలోకి రావడం ఇది మరో మైల్‌స్టోన్. మంగళగిరిలోని మయూరి టెక్ పార్క్ ఇప్పటికే అనేక టెక్ సంస్థలకు ఆశ్రయంగా మారింది. ఇప్పుడు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ రాకతో ఈ పార్క్‌కు మరింత ప్రాధాన్యత లభించింది. రాష్ట్రవ్యాప్తంగా టెక్నాలజీ రంగంలో వేగవంతమైన అభివృద్ధికి ఇది కేంద్రబిందువుగా మారనుంది.

యువతకు అవకాశం, రాష్ట్రానికి భవిష్యత్తు

ఈ ఇన్నోవేషన్ హబ్ స్టార్టప్‌లు, రీసెర్చ్, డెవలప్‌మెంట్కి ప్రోత్సాహం ఇస్తుంది. యువత టెక్ రంగంలో కెరీర్ ప్రారంభించడానికి ఇది సరైన వేదిక. ప్రభుత్వ లక్ష్యం రాష్ట్రాన్ని టెక్ పరంగా ముందంజలో నిలపడం. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కేవలం ఒక భవనం కాదు, ఇది ఆవిష్కరణలకు ఆలయం. రాష్ట్రానికి సాంకేతికతలో కొత్త ఊపును అందించేందుకు ఇది గట్టిగా నిలుస్తుంది. మంగళగిరిలో ప్రారంభమైన ఈ ప్రయాణం, ఆంధ్రప్రదేశ్‌ను టెక్ మ్యాప్‌లో ప్రత్యేకంగా నిలబెట్టే అవకాశం కల్పిస్తుంది.

## అర్హులైన వారికి పెన్షన్లు

తెలుగుగళం న్యూస్,పామిడి.

వికలాంగుల పెన్షన్ల విషయంలో అర్హులైన వారికి ఎటువంటి అన్యాయం జరగదని, కొంతమంది అర్హులైన వారి పెన్షన్లు పొరపాటున ఆగిపోయినట్లు మా దృష్టికి వచ్చింది వారు ఆందోళన చెందనవసరం లేదని ఎమ్మెల్యే బండారు శ్రావణి పేర్కొన్నారు. వారి సమస్యలను కూడా పూర్తి స్థాయిలో పరిశీలించి, తగిన న్యాయం చేయడం జరుగుతుందన్నారు. కొంతమంది వికలాంగులు అనర్హులైన వారికి వయస్సు 60 సంవత్సరాలు దాటిన వారికి వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయబడం జరుగుతుందన్నారు. ఇంకనూ అనర్హుల్లో కొంతమంది

## ఫిల్మ్ ఛాంబర్ సమస్యలను చర్చించి పరిష్కారం చూపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశం




సమస్యకు పరిష్కారం చూపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశ్రమలో సీనియర్లు "ఇలాంటి సమయంలో దాసరి నారాయణరావు లాంటి నేతృత్వం ఉంటే సమస్యలు సులభంగా పరిష్కరమయ్యేవి" అని వ్యాఖ్యానిస్తున్నారు. ఇకపోతే సమ్మె కారణంగా నిర్మాతలకు మాత్రమే కాకుండా, కొత్తగా షూటింగ్‌కి సిద్ధమైన చిన్న సినిమాలకు, సీరియల్స్‌కూ నష్టం కలుగుతోంది. వందలాది మంది చిన్న ఆర్టిస్టులు, టెక్నీషియన్లు, డైలీ వేజ్ వర్కర్స్ నిరుద్యోగులుగా మారారు. రోజువారీ ఆదాయంపై బతికే కార్మికుల పరిస్థితి మరింత దారుణంగా మారింది. అసలు ఈ సమ్మె ఎన్నాళ్లు కొనసాగుతుంది.. పరిష్కారం దొరుకుతుందాం.. లేదా అన్న సందిగ్ధత నెలకొన్న వేళ తెలంగాణ ప్రభుత్వం (%వశ్రీఖఅస్త్రుఖు +శీఙ%) రంగంలోకి దిగింది. ఫిల్మ్ ఛాంబర్, ఫెడరేషన్ నాయకులతో చర్చించి సమస్యకు పరిష్కారం చూపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఉన్నతాధికారులకు ఆదేశించారు. గత రెండు వారాలుగా కొనసాగుతోన్న ఈ సమ్మె రాష్ట్ర సినిమా పాలసీపై తీవ్ర ప్రభావం చూపిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌ని సినిమా హబ్‌గా తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ ఆలోచనకు సినీ కార్మికుల సమ్మె పెద్ద అడ్డంకిగా మారిందని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నట్లుగా తెలుస్తోంది.

సమ్మెకు ఫుల్‌స్టాప్ పెట్టేలా రంగంలోకి దిగింది

కార్మికుల సమ్మెతో హైదరాబాద్‌లో తెలుగు సినిమాలతో పాటుఇతర భాషల చిత్రాల షూటింగులు కూడా నిలిచిపోయాయి. ఈ క్రమంలోనే అప్రమత్తమైన రాష్ట్ర ప్రభుత్వం వీలైనంత త్వరగా సమ్మెకు ఫుల్‌స్టాప్ పెట్టేలా రంగంలోకి దిగింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో అధికారులు ఫిల్మ్ ఛాంబర్ ప్రతినిధులతో ఇప్పటికే చర్చలు జరిపారు. అలాగే ఫెడరేషన్ నాయకులతో డీజీపీ చర్చలు జరపనున్నారు. మరోవైపు ఈరోజు సాయంత్రం 3 గంటలకు నిర్మాతలతో, 4 గంటలకు ఫెడరేషన్ నాయకులతో ఫిల్మ్ ఛాంబర్ చర్చలు నిర్వహించనుంది. తెలంగాణ ప్రభుత్వం జోక్యం చేసుకోవడంతో ఈ సమస్యకు త్వరలోనే ఎండ్ కార్డ్ పడే అవకాశం ఉందని అంటున్నారు. మరోవైపు కార్మికుల వేతనాల పెంపుపై ఫిలిం ఫెడరేషన్‌కి ఫిల్మ్ ఛాంబర్ లేఖ రాసింది. నాలుగు షరతులతో పాటు పర్సంటేజీ విధానాన్ని అందులో వివరించారు. అయితే నిర్మాతలు పెట్టిన షరతులకు కార్మికుల సంఘం ఒప్పుకుంటుందా? లేదా? అనే విషయంపై క్లారిటీ రావాల్సింది.

## డాక్టరేట్ పట్టా అందుకున్న పంచాయతీ కార్యదర్శి

### డా.రాచర్ల హరిబాబు



తెలుగు గళం హనుమకొండ న్యూస్

దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మ క ఉస్మానియా యూనివర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ మేనేజ్మెంట్ నుండి"మోడరన్ బ్రేక్ ఫాస్ట్ ట్రైన్స్ ఆఫ్ కన్స్యూమర్స్ ఏ స్టడీ ఇన్ హైదరాబాద్ " అనే అంశంపై పరిశోధనకు గాను పీహెచ్డీ డాక్టరేట్ పట్టాను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మరియుఐ ఎస్ ఆర్ ఓ చైర్మన్ వి. నారాయణన్ ల చేతుల మీదుగా తీసుకొని, మొదటి సరిగా హన్మకొండ జిల్లాకు విచ్చేసినందుకు, టి పి ఎస్ ఎఫ్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్, ఆకారపు సురేష్ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా తెలంగాణ పంచాయతీ సెక్రెటరీస్ ఫెడరేషన్ ( టి పి ఎస్ ఎఫ్ ),ప్రెసిడెంట్స్, బొక్క గిరిబాబు, కనకం విజయ్ కుమార్ తదితరులు ఘనంగా స్వాగతం పలికారు.

## ఆరోగ్య కేంద్రం,ఇందిరమ్మ ఇండ్లు,కేజీబీవీ పాఠశాలను తనిఖీ

### హన్మకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి







తెలుగు గళం న్యూస్ హనుమకొండ,ఆగస్టు 20

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ శాఖల పనితీరు,అభివృద్ధి కార్యక్రమాలను జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి బుధవారం తనిఖీ చేశారు. మొదటగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన ఆయన రికార్డులను పరిశీలించి ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలపై వైద్యాధికారులు,సిబ్బందిని ప్రశ్నించారు. అనంతరం ఎల్కతుర్తి మండలంలో లబ్ధిదారులు నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని పరిశీలించి,పనులను వేగవంతం చేయాలని సూచించారు. తర్వాత కేజీబీవీ పాఠశాలను సందర్శించి విద్యార్థినులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. విద్యార్థినులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని కూడా పరిశీలించిన అదనపు కలెక్టర్,భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై తహసీల్దార్ ప్రసాద్ రావును అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవిబాబు,సంబంధిత శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## పెన్షన్లలో అర్హులకు అన్యాయం జరగదు

### -ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



వితంతువులు ఉన్నారు వారికి కూడా త్వరలోనే అవకాశం కల్పిస్తారు, ఎవరైతే అనర్హతలో ఉండి వృద్ధాప్య పెన్షన్ కి అర్హులో అటువంటివారు రివెరిఫికేషన్ కి వెళ్ళనవసరం లేదు మరియు 18 సంవత్సరాల నటువంటి దివ్యాంగులైన పిల్లల పెన్షన్లు తాత్కాలికంగా నిలుపుదల చేయడమైనది కనుక ప్రస్తుతానికి వీరికి నోటీసులు ఇవ్వరని తెలిపారు. ఈ వెరిఫికేషన్ ప్రక్రియ ప్రభుత్వం కేవలం అనర్హులను తొలగించడానికి మాత్రమే చేపట్టడం జరిగింది. కానీ అర్హులైన వారికి అక్కడక్కడ అన్యాయం జరిగింది. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి న్యాయం చేసే బాధ్యతను మా కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది.

## జనగామ బ్రిడ్జిపై సమస్యల పరిష్కారం కోసం సిపిఎం ధర్నా

### "38 ఏళ్ల నాటి బ్రిడ్జి నిర్వహణలో నిర్లక్ష్యం"

### "ప్రమాదాలు నివారించేందుకు లైట్లు,సైడ్ వాల్స్ మరమ్మతులు అవసరం"



తెలుగు గళం న్యూస్ జనగామ

జనగామ పట్టణంలోని నెహ్రూ పార్క్ నుండి ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి వరకు రైల్వే క్రాసింగ్ కోసం నిర్మించబడిన బ్రిడ్జిపై ఏర్పడిన సమస్యలను తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం జనగామ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం కమిషనర్ వెంకటేశ్వర్లకు మెమోరాండం అందజేశారు. ఈ ధర్నాకు మంగ బీరయ్య అధ్యక్షత వహించగా,సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొట్ల శేఖర్,బూడిది గోపి మాట్లాడుతూ...గత 38 సంవత్సరాల క్రితం నిర్మించబడిన ఈ బ్రిడ్జి సరైన నిర్వహణ లేక పాడైపోతుందని,గత నాలుగు నెలలుగా 30కు పైగా లైట్లు వెలగకపోవడం వల్ల రాత్రిపూట వాహనదారులు,నడకదారులు ప్రమాదాల బారిన పడుతున్నారని,ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులు,వారి బంధువులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా బ్రిడ్జి ఇరువైపులా రాగి మొక్కలు పెరిగి పగుళ్లు వస్తున్నాయనీ,వాటిని కూకటి వేళ్లతో సహా తొలగించాలని డిమాండ్ చేశారు. బ్రిడ్జి కింద గ్రీనరీ ఏర్పాటు చేస్తామని అధికారులు రెండు సంవత్సరాల క్రితం ప్రారంభించి,అసంపూర్తిగా వదిలిపెట్టడం ద్వారా ప్రజా ధనాన్ని వృథా చేశారని విమర్శించారు. వెంటనే వ్యాపార సముదాయాలను తొలగించి,పూల మొక్కలతో సుందరీకరణ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి హజారుద్దీన్,పట్టణ కమిటీ సభ్యులు బూడిది ప్రశాంత్,చిదురాల ఉపేందర్,సుధాకర్,కార్యాలయ కార్యదర్శి బండ సౌందర్య,కచ్చ గళ్ళ వెంకటేష్,గాజుల నాగరాజు,ఉరుసుల మహేశ్వరి,గాజుల అంజలి,కోయల్ కార్ నాగరాజు,కడకంచి స్వామి,జి.రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## దామెర కుట్టు శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ స్నేహ షబరీష్



తెలుగు గళం న్యూస్ హన్మకొండ

హనుమకొండ జిల్లా దామెర మండల కేంద్రంలోని మహిళా కుట్టు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న మహిళలతో కలెక్టర్ మాట్లాడుతూ..కుట్టు శిక్షణ ద్వారా న ై ప ు ణ్ య ా ల న ు పెంపొందించుకోవాలని,తద్వారా ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శిక్షణ అనంతరం మహిళలకు ఉపాధి అవకాశాలు లభించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ భరోసా ఇచ్చారు. శిక్షణ కేంద్రం కార్యకలాపాలపై నిర్వాహకులు,అధికారుల నుంచి కలెక్టర్ వివరాలు తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఎన్ని మహిళలు శిక్షణ పొందారో,నైపుణ్యాభివృద్ధికి ఎలాంటి పద్ధతులను అనుసరిస్తున్నారో సమగ్రంగా విచారణ చేశారు. కేంద్రం ఆవరణలో కలెక్టర్ మొక్క నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ మేన శ్రీను,అదనపు డిఆర్డివో వెంకటేశ్వర్లు,ఎంపీడీవో కల్పన,డిపిఎం రాజేంద్రప్రసాద్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## గ్రంధాలయ సంస్థ చైర్మన్ ను సన్మానించిన తల్లాడ మున్నూరు కాపు సంఘం,జర్నలిస్టులు ....



తల్లాడ ఆగస్ట్ 20, లి గళం న్యూస్‌లి ....

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ను మర్యాదపూర్వకంగా సన్మానించిన తల్లాడ మండలం మున్నూరు కాపు సంఘం. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా తల్లాడ విచ్చేసిన పసుపులేటి వీరబాబును తల్లాడ మండలం మున్నూరు కాపు సంఘం ఆ సంఘం కన్వీనర్ దాలంశెట్టి శ్రీనివాసరావు నేతృత్వంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీరబాబు ఇంకా ఉన్నత పదవులు అలంకరించి కాపు కులానికి పేరు తేవాలని ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల కాపు సంఘం కన్వీనర్ దాళంశెట్టి శ్రీనివాసరావు,మున్నూరు కాపు సంఘం మండల ఉపాధ్యక్షులు కోసూరి వేలాద్రి,మల్లవరం మాజీ ఉప సర్పంచ్ ఎర్రి నరసింహారావు,తల్లాడ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు షేక్ రోబో,క్లబ్ కార్యదర్శి మోదుగు జయరాజు, ప్రచార కార్యదర్శి గొడ్ల శ్రీనివాస్,కటికి ప్రసాద్,దొనకొండ ఉపేందర్,కుప్పాల నరసింహారావు,కంభంపాటి కాలేశ్వరరావు,సంపటం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి రెడ్యానాయక్ జన్మదినవేడుకలు



మహబూబాబాద్ జిల్లా తెలుగు గళం న్యూస్

డోర్నకల్ మాజీ శాసనసభ్యులు,మాజీ మంత్రి డిఎస్ రెడ్యా నాయక్ జన్మదినోత్సవాన్ని మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు మండలంలోని ఉగ్గంపల్లి గ్రామం లో జన్మదినోత్సవాన్ని అభిమానులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించుకున్నారు. నాడు ఎమ్మెల్యేగా నేడు పార్టీ నేతగా ఒకే మాదిరిగా కార్యకర్తలను చూసుకుంటూ ఆపదలో ఉన్న వారికి నేనున్నాను అంటూ అందరిని కలుపుకొని అందరికీ ధైర్యంగా నిలబడే నేత రెడ్యా నాయక్ అని మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ గుడిపూడి నవీన్ రావు అన్నారు,72 సంవత్సరాలు పూర్తి చేసుకొని 73 వ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు, బారి గజ మాల వేసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని వచ్చే ఎలక్షన్లో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే గా, కాబోయే మంత్రిగా డోర్నకల్ నియోజకవర్గ ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు, ఎన్ని సమస్యలు ఐనా ఎదుర్కొని కార్యకర్తలకు అండగా ఉన్న నేత మన రెడ్యా నాయక్ అన్నారు, కార్యకర్తలు అధైర్యపడవద్దని, వచ్చే ప్రభుత్వం మనదేనని ధీమా వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు యువ నాయకుడు,రైస్మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డిస్ రవిచంద్ర,గడ్డం వెంకన్న, క్లాస్ వన్ కాంట్రాక్టర్ రామ్ మడుగు అచ్యుతరావు, రాంబాబు, రవీందర్, కాలు నాయక్,మాజీ ఎంపిపి అరుణ, మాజీ జడ్పీటీసీ శారద, మాజీ వైస్ ఎంపిపి గాదె అశోక్ రెడ్డి,కెసముద్రం మార్కెట్ కమిటీ మాజీ వైస్ ఛైర్మన్ రాంపల్లి రవి గౌడ్,మాజీ ఎంపిటిసి కొమ్ము నరేష్, కొమ్ము చంద్ర శేఖర్, హరీ నాయక్, బాలాజి,అజ్మీర రెడ్డి, గంధసిరి కృష్ణ,దున్న నరసయ్య,డోర్నకల్ నియోజకవర్గ%శీ% లోని వివిధ మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# జఫర్గడ్ మోడల్ స్కూల్లో మాక్ పోలింగ్







తెలుగు గళం న్యూస్ జఫర్గడ్,ఆగస్టు 20

జనగామ జిల్లా జఫర్గడ్ ప్రభుత్వ మోడల్ స్కూల్లో బుధవారం విద్యార్థులకు మాక్ పోలింగ్ నిర్వహించారు. హెడ్ బాయ్,హెడ్ గర్ల్,డిప్యూటీ హెడ్ బాయ్,డిప్యూటీ హెడ్ గర్ల్ విభాగాల్లో ఎన్నికలు జరిగాయి. విద్యార్థులు నిజమైన ఎన్నికల తరహాలో ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ఎన్నికల్లో హెడ్ బాయ్‌గా బొజ్జ గణేష్,హెడ్ గర్ల్‌గా దుబ్యాల శివాని,డిప్యూటీ హెడ్ బాయ్‌గా గంధం రామ్ చరణ్,డిప్యూటీ హెడ్ గర్ల్‌గా మోరె కోమలత గెలుపొందారు. విజేతలకు ప్రిన్సిపాల్ డాక్టర్ కే.శ్రీకాంత్,ఉపాధ్యాయులు, విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ..విద్యార్థి దశలోనే ఎన్నికలు నిర్వహించడం ద్వారా పిల్లలకు ప్రజాస్వామ్యం,ఎన్నికల విధానం గురించి అవగాహన కలుగుతుంది. ఓటు ప్రాధాన్యతను అనుభవం ద్వారా తెలుసుకోవడంతో పాటు పిల్లల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయి"అని పేర్కొన్నారు. పిల్లలు ప్రజాస్వామిక స్ఫూర్తితో ఎన్నికల్లో పాల్గొనడం అభినందనీయమని,ఇదే స్ఫూర్తితో పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రామిక మహిళల శ్రమను గుర్తించాలి -సమాన అవకాశాలు కల్పించాలి.

డా శాంతా సిన్హా





తెలుగు గళం న్యూస్,ఆగస్టు 20

శ్రామిక మహిళా సమన్వయ కమిటీ ఆహ్వాన సంఘ ఏర్పాటు సమావేశం సిఐటియు ఆధ్వర్యంలో అఖిల భారత శ్రామిక మహిళా సమన్వయ కమిటీ 13వ జాతీయ సదస్సు నవంబర్ 1, 2 తేదీల్లో హైదరాబాద్‌లో జరుగుతున్న సందర్భంగా ఈరోజు (తేది: 20%-08-%2025)న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆహ్వాన సంఘం ఏర్పాటు సభ జరిగింది. దీనికి సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర శ్రామిక మహిళా సమన్వయ కమిటీ కన్వీనర్ ఎస్వీ. రమ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ పద్మశ్రీ డా? శాంతా సిన్హా హాజరయ్యారు

సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు మాట్లాడుతూ సమాజంలో, దేశ ఉత్పత్తిలో కీలకపాత్ర పోషిస్తున్న శ్రామిక మహిళల సమస్యలు పరిష్కరించడంలో, హక్కులు నిలబెట్టడంలో సిఐటియు ప్రత్యేక కృషి పెడుతుందన్నారు. ఈ నేపథ్యంలోనే 1979లో అఖిల భారత శ్రామిక మహిళా సమన్వయ కమిటీ ఏర్పడిరదన్నారు. నాటి నుండి అన్ని రంగాల మహిళలను సంఘటితం చేయడంలో ముఖ్యపాత్ర వహిస్తోందన్నారు. నేడు అన్ని రంగాల్లో మహిళలు విస్తరిస్తున్నారని, వారంతా కార్మిక చట్టాల పరిధికి దూరంగా ఉన్నారన్నారు. అందువల్ల రాబోయే రోజుల్లో స్కీం వర్కర్లతో పాటు శ్రామిక మహిళా సమన్వయ కమిటీ (సిఐటియు) సహకారంతో వివిధ రంగాల్లో పెద్ద సంఖ్యలో పనిచేస్తున్న మహిళలపై సిఐటియు దృష్టి సారించాలని భావిస్తోందని, ఇప్పటికే ఆ ప్రయత్నాలు ప్రారంభమయ్యాయన్నారు. ఈ ఆహ్వాన సంఘం ఏర్పాటు సమావేశంలో వివిధ ప్రైవేట్ పరిశ్రమలు, విద్యుత్, గ్రామ పంచాయతీ, మెడికల్ & హెల్త్ తదితర రంగాల నుండి మహిళా కార్మికులు పాల్గొనడం దానిలో భాగమేనన్నారు. 2025 నవంబర్ 1, 2 తేదీల్లో హైదరాబాద్‌లో జరగబోయే అఖిల భారత శ్రామిక మహిళా జాతీయ సదస్సును జయప్రదం చేయడంలో అందరూ సహకరించాలని కోరారు.

సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ "4 లేబర్ కోడ్స్" పేరుతో కేంద్ర ప్రభుత్వం అనేక కార్మిక వ్యతిరేక విధానాలు చేపడుతోందని, దానివల్ల శ్రామిక మహిళలు ఎక్కువగా ప్రభావితమవుతున్నారని, కుటుంబ శ్రమలో మహిళలు రోజుకు 6 గంటలకు పైగా శ్రమిస్తున్నారని, అయినా వారి శ్రమకు గుర్తింపు లేదన్నారు. పని ప్రదేశంలో లైంగిక వేధింపులతో పాటు వివక్షకు కూడా గురవుతున్నారన్నారు. ఈ సదస్సు సందర్భంగా శ్రామిక మహిళలు ఎక్కువగా ఉన్న రంగాల్లోకి వారి సమస్యలపై సర్వేలు నిర్వహించాలని, అప్పుడే చేరుకొని కార్మికుల్లోకి చేరుకోగలమన్నారు.

పద్మశ్రీ డా? శాంతా సిన్హా చైర్ పర్సన్‌గా, సిఐటియు అధ్యక్షులు చుక్క రాములు చీఫ్ ప్యాట్రన్‌గా, సిఐటియు ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ కో%-%చైర్మన్‌గా, ఎస్వీ. రమ ప్రధాన కార్యదర్శిగా, ఎం పద్మశ్రీ కోశాధికారిగా, 60 మందితో ఆహ్వాన సంఘాన్ని పాలడుగు భాస్కర్ ప్రకటించారు.

డా? శాంతా సిన్హా మాట్లాడుతూ మహిళలు ఇంటా, బయటా ఎంతో శ్రమిస్తున్నారని, మహిళలు లేనిదే సమాజం ముందుకు వెళ్ళదని, ఇంట గెలిచి %-% రచ్చ గెలవమనే సామెత పాతబడిపోయిందని, ఇప్పుడు బయట గెలిస్తేనే ఇంట్లో కూడా మహిళలకు గౌరవం పెరుగుతుందన్నారు. ఇంతమంది మహిళలు నాయకులుగా ముందుకు రావడంలో సిఐటియు ప్రత్యేక పాత్ర ఎంతో ఉందని అభినందనలు తెలియజేశారు. సదస్సు విజయవంతమవడంలో పూర్తి సహకారం అందిస్తానన్నారు. టిఎన్‌డబ్ల్యూటిఎఫ్ నాయకులు సంయుక్త, డా? శారద, నవతెలంగాణ సీనియర్ జర్నలిస్ట్ షేక్ సలీమ, బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర మహిళా కన్వీనర్ పద్మావతి, సిఐటియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి దయా రమాదేవి సభనుద్దేశించి మాట్లాడారు.

ఈ సదస్సులో సిఐటియు రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ పి. జయలక్ష్మి, కాసు మాధవి, జె. వెంకటేష్, వంగూరు రాములు, వి.ఎస్.రావు, కూరపాటి రమేష్, జె. చంద్రశేఖర్, బి. మధు, గోపాలస్వామి, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్. కోటంరాజు, పి. సుధాకర్, ఎ. సునీత, ఎస్ఎస్ఆర్‌ఎ. ప్రసాద్, వివిధ జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం, మెడికల్ & హెల్త్, మున్సిపల్, గ్రామ పంచాయతీ, ప్రైవేట్ పరిశ్రమలు, విద్యుత్ మొదల్కెన రంగాల రాష్ట్ర, జిల్లా నాయకులు, ఏఐఐఇఎ మహిళా కన్వీనర్ వి. మైథిలి, ఈఐసి సీనియర్ నాయకులు ఎన్.ఎస్. శైలజ, గాంధీ నర్సింగ్ కాలేజ్ ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ సిహెచ్. రోజా రాణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రయివేట్ సెక్యూరిటీ గార్డు వేతనాలు సవరించాలి ...

## సిఐటియు జాతీయ కోశాధికారి ఎం సాయి బాబు






తెలుగు గళం న్యూస్ ఆగస్టు 20

గత 12 ఏండ్లుగా సెక్యూరిటీ సర్వీస్‌లో కనీస వేతనాలు సవరించనందున కోటి మందికి పైగా ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు, అనుబంధ హౌస్‌కీపింగ్ కార్మికులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారు. రాష్ట్రంలో సుమారు 1500 ఏజెన్సీలలో 6లక్షల మంది సెక్యూరిటీ గార్డులు మరియు అనుబంధంగా వివిధ రకాల పనులు చేసే కార్మికులు ఉన్నారు. ఆర్థిక వ్యవస్థలో అత్యంత కీలకమైన ఉత్పత్తి ప్రక్రియ జరిగే ఎస్టాబ్లిష్‌మెంట్స్ మొదలుకొని, ఆ సరుకుల నిల్వ, సోలార్ ప్లాంట్స్, ట్రాన్స్‌పోర్ట్, పంపిణీ జరిగే అన్ని విభాగాల వద్ద పనిచేస్తున్నారు. ప్రభుత్వ మరియు ప్రైవేట్‌రంగ సంస్థలన్నింటిలో వాచ్ అండ్ వార్డ్ డివిజన్స్‌ను ఔట్‌సోర్సింగ్ పేరుతో ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీలే నిర్వహిస్తున్నాయి. ముఖ్యంగా వ్యవసాయ మార్కెట్ కమిటీలలో, బ్యాంకింగ్, ఇన్సూరెన్స్ సంస్థలన్నింటిలో వీరిదే కీలకపాత్ర. అందువల్ల ఫ్యాక్టరీలు, బ్యాంకు, ఇన్సూరెన్స్ సంస్థలు, కార్పొరేట్ కంపెనీలు, హాస్పిటల్స్, విద్యాలయాలు, మెట్రో స్టేషన్లు, షాపింగ్ మాల్స్, గ్రేటెడ్ కమ్యూనిటీలు, పబ్లిక్ పార్కులు, ప్రార్థనా మందిరాలు, రెసిడెన్షియల్ ఏరియాలు అన్నిచోట్లా ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులే కనబడతారు. వీరి పని పరిస్థితులు అత్యంత దుర్భరంగా ఉన్నాయి. కనీస వేతనాలు అమలు చేయరు. అత్యధికచోట్ల 12 గంటల పని దినమే ఉంది. అదనపు గంటలకు ఓవర్ టైం ఉండదు. ఐడెంటిటీ కార్డులు, యూనిఫామ్, షూస్, టార్చ్ లైట్ తదితర రక్షణ పరికరాలకు ఏజెన్సీలు కార్మికుల నుండే డబ్బులు వసూలు చేస్తున్నాయి, ప్రావిడెంట్ ఫండ్‌కు సంబంధించి యాజమాన్యం కాంట్రిబ్యూషన్‌ను కూడా కార్మికుల వేతనాల నుండే రికవరీ చేస్తున్నట్లు అనేక సర్వేల్లో తేలింది. రికవరీ ఎమౌంట్‌ను సక్రమంగా డిపాజిట్ చేయరు. ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీస్ (రెగ్యులేషన్) చట్టం-2005 ప్రకారం అనేక చట్టబద్ధ ప్రయోజనాలు కనిపించాల్సిన యాజమాన్యాలు, వాటిని ఎగ్గొడుతున్నారు. సెక్యూరిటీ కార్మికులు సంఘటితమై పోరాడినచోట, కొన్ని ప్రయోజనాలు ఇస్తున్నారు. వేతన భద్రత, ఉద్యోగాలకు భద్రత లేని పరిస్థితులు ఉన్నారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇప్పటివరకు షెడ్యూల్డ్ ఎంప్లాయిమెట్స్ జీవోలలో కనీస వేతనాల నిర్ణయం సవరణ చేయలేదు. 2021 సం॥రం జనవరిలో సెక్యూరిటీ సర్వీసెస్ జీ.వో.నెం: 21 జారీ చేశారు. కానీ వాటిని గెజిట్ చేయకుండా పెండింగ్ వుంచి, కమీషనర్ కార్యాలయంలోనే తొక్కిపెట్టారు. హైకోర్టు పలుమార్లు ఆ జీవోకు గెజిట్ చేయాలని చెప్పినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. 2021 జూన్‌లో ఇచ్చిన సెక్యూరిటీ సర్వీసెస్ జీ.వో కింద సుమారు 4 లక్షల మంది పని చేస్తున్నారు. అవి అప్పటి నుండి అమలు కాకపోవడం వల్ల ప్రతి నెల కార్మికుల లక్షల రూపాయాలు నష్టపోతున్నారు. ఇలా కార్మికుల శ్రమ దోపిడిని ప్రోత్సహిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పారిశ్రామిక వేత్తలకు ఒత్తాసు పలుకుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక వర్గానికి వ్యతిరేకంగానే వ్యహరిస్తున్నది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సెక్యూరిటీ సర్వీసెస్ జీవోను గెజిట్ చేసి వేతనాలు పెంచాలని సదస్సు డిమాండ్ చేస్తున్నది.

మరోపక్క కేంద్ర ప్రభుత్వం 4 లేబర్ కోడ్‌లు అమల్లోకి వస్తే ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల పరిస్థితి "పెనం మీద నుండి పొయ్యిలో పడిన" చందంగా మారనున్నది. ప్రైవేట్ సెక్యూరిటీ రంగంలో కాంట్రాక్ట్ పొంది ఏజెన్సీను నిర్వహిస్తున్న ప్రైవేట్ ఏజెన్సీలకు, తమ ఉద్యోగులను యదేచ్ఛగా దోపిడీ చేసేందుకు వీలుగా కాంట్రాక్టు లేబర్ రెగ్యులేషన్ అండ్ ఎబాలిషన్ చట్టం-1970ని ఓఎస్‌హెచ్‌డబ్ల్యూసి కోడ్‌లో కలిపేసింది. ఇప్పుడున్న చట్టం ప్రకారం 20 మంది కార్మికుల స్థాయి సంఖ్యను 50కి పెంచింది. అంటే 50 మంది కంటే తక్కువ మంది సెక్యూరిటీ కార్మికులను పెట్టుకున్న ఏ సంస్థ ఇక లైసెన్స్ తీసుకోవాల్సిన పనిలేదు. గత చట్టం ప్రకారం కనీస వేతనాలు, సామాజిక భద్రతా పథకాలు అమలు చేయించే బాధ్యత ప్రిన్సిపల్ ఎంప్లాయర్‌కు ఉంది. ఇప్పుడు వచ్చే కొత్త కోడ్‌లో వీటన్నింటినీ తీసేశారు. పేరుకే సామాజిక భద్రతా కోడ్ వచ్చింది. కానీ ఇది నేతి బీరకాయలో నెయ్యి చందంగా ఉంది. ఇందులో ఈపిఎఫ్ చట్టం ప్రకారం ఇప్పుడున్న 12% కాంట్రిబ్యూషన్‌ను 10 శాతానికి తగ్గించింది. దీనిపై వడ్డీ రేటు, పించను, ఇన్సూరెన్స్ లాంటి విషయాల్లో గవర్నమెంట్‌కే అధికారం ఇచ్చింది. ఆఖరికి ఈపిఎఫ్ నుండి విచ్చలవిడిగా కొన్ని సంస్థలను మినహాయింపు ఇచ్చే వీలుంది. ఇది అమల్లోకి వస్తే ఏ ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీ కూడా పిఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యుటీ, మెటర్నటీ లీవు తదితర ప్రయోజనాలు కల్పించరు. 12 గంటల పని విధానం చట్టబద్ధం కానున్నది.

కర్తవ్యాలు:

1. ఆగస్టు 28, 2025న సెక్యూరిటీ గార్డుల జాతీయ డిమాండ్ల దినోత్సవం సందర్భంగా అన్ని లేబర్ కమీషనర్ కార్యాలయ వద్ద నిరసనలు తెలిపి, చార్టర్‌ను డిమాండ్ల ను అధికారులకు అందించాలి.
2. ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ మరియు హౌజ్ కీపింగ్ కార్మికుల సమస్యలపై ముఖ్యమైన సమస్యలపై చర్చించడానికి, ఆందోళన కార్యక్రమాలను సిద్ధం చేయడానికి జిల్లా స్థాయి సమావేశాలను కూడా నిర్వహించాలి.
4. అన్ని యూనియన్లు 2025 సభ్యత్వ క్యాంపెయిన్ నిర్వహించాలి. ఇది నవంబర్ 2025 నాటికి పూర్తి అవుతుంది. ఈ కాలంలో వచ్చిన కొత్త పరిచయాలతో కొత్త యూనియన్‌ను ఏర్పాటు చేయాలి.
5. 2025 సెప్టెంబర్ మరియు అక్టోబర్‌లలో రాష్ట్ర స్థాయి సమావేశాల ద్వారా శ్రామిక మహిళా భద్రతా గార్డులు మరియు కార్మికులపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలి.
6. అన్ని యూనియన్లు ఆంధ్రప్రదేశ్‌లోని వైజాగ్‌లో జరిగే జఋఖ 18వ జాతీయ సదస్సును పురస్కరించుకుని 2025 డిసెంబర్ 15న జఋఖ జెండాలు ఆవిష్కరించాలి.




తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం

ప్రపంచ జానపద దినోత్సవం సందర్భంగా

జానపద జన జాతర

2025, ఆగస్టు 23, సుందరయ్య విజ్ఞాన కేంద్రం, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్.

తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం ఆధ్వర్యంలో జానపద జాతర సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ లోని జాన పద కళలన్ని ఒక చోట చేర్చి జానపద జన జాతర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాము. కావున ఆర్థిక మరియు అన్ని రకాల సహాకారాలనుఅందించాల్సిందిగా విజ్ఞాప్తి చేస్తున్నాము.

జానపదమే తెలంగాణ ప్రాణపదం. పల్లెల్లో "పాట" నే ప్రాణంగా నేటికి బతికించుకుంటున్నారు. జానపదం సంస్కృతికి, బాషా సాహిత్యానికి పట్టుకొమ్మలు, సకల శాస్త్రాలకు మూలం, జానపద విజ్ఞానం.. మానవ నాగరికతా వికాసంలో వీటి పాత్ర అనన్య సామాన్యమైంది. మానవున్ని మాయ మవ్వకుండా కాపాడుకుంటూ వస్తున్న వెలుగు దివిటీలు మన కళాకారులు.

జాతి చరిత్రలు మసకబారకుండా పరిరక్షించుకుంటూ వస్తున్న కాంతి రేఖలు. ఇదంతా అల్లిక సాహిత్యం. ఒక తరం నుంచి మరో తరానికి వారసత్వంగా వస్తున్న జ్ఞాన సంపద.పల్లె వాసుల గుండె చప్పుడు, వేల వెలుగుల సింగిడి ఈ జానపదం. మరోసారి మన తెలంగాణలో కొత్త ఒరవడికి, సరికొత్త ఆశలు మోసు లేత్తేల ప్రజల జీవనాడిని జానపద కళాప్రదర్శనల ద్వారా మరోసారి వినిపిద్దాం!

తెలంగాణ బతుకులలోనే ఒక సహాజత్వం, శ్రమైక జీవన సౌందర్యానికి సకల కళలే ఒక అలంకారం, వారికి ఇదే జీవనాధారం కూడా అనేక అస్తిత్వాల పరివేదనను వినిపించే ప్రత్యామ్నాయ వేదికగా టిపిఎస్‌కె,మరుగున పడిన కళల చరిత్రను వెలికితీసే "ఆటపాటల అంగడి సకల కళల సింగిడి". అందుకే తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం(TPSK) ప్రపంచ జానపద దినోత్సవం సందర్భంగా తెలం "గానాలు" జానపద జన జాతరలో ఆట పాటలతో ఘనంగా నిర్వహిస్తున్నది.

ఈ జాతరలో జానపదం, చిందు, యక్షగానం, బుర్రకథ, ఒగ్గుడోళ్ళ,బేడబుడిగ జంగాల కథలు,బోనాలు, బతుకమ్మ, కోలాటాలు తదితర జానపద కళారూపాలతో దినమంతా సంబురం.

కావున ఆగస్టు 22న జానపద జన జాతరకు అన్ని రకాల సహాయ సహకారాలను అందించాల్సిందిగా విజ్ఞాప్తి చేస్తున్నాము.

భవదీయులు....

జి.రాములు
గౌరవ అధ్యక్షులు
9490098006

భూపతి వెంకటేశ్వర్లు
రాష్ట్ర అధ్యక్షులు
9490098343

కె. హిమబిందు
కార్యదర్శి
9490300200





